# Official Spokesperson's response to media queries regarding the detention of Indian fishermen from Tamil Nadu by Sri Lankan authorities between 18-20 December 2021

December 21, 2021

## 2021 డిసెంబర్ 18-20 మధ్య తమిళనాడుకు చెందిన భారతీయ మత్స్యకారులను శ్రీలంక అధికారులు నిర్బంధించడానికి సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

డిసెంబర్ 21, 2021

**2021 డిసెంబర్ 18-20 మధ్య తమిళనాడుకు చెందిన భారతీయ మత్స్యకారులను శ్రీలంక అధికారులు నిర్బంధించడానికి సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

2. తమిళనాడుకు చెందిన భారతీయ మత్స్యకారులను శ్రీలంక అధికారులు 2021 డిసెంబర్ 18-20 మధ్య నిర్బంధించడం పట్ల మేము ఆందోళన చెందుతున్నాము. మా వద్ద ఉన్న సమాచారం మేరకు, 68 మంది మత్స్యకారులను అలాగే 10 బోట్లను అదుపులోకి తీసుకున్నారు.

3. జాఫ్నాలోని భారతీయ దౌత్య జనరల్‌కు చెందిన అధికారులు, నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను కలుసుకున్నారు అలాగే అవసరమైన అన్నిరకాల తోడ్పాటును అందిస్తున్నారు. తమ బంధువులతో ఫోన్‌లో మాట్లాడే సదుపాయాన్ని కల్పించడంతో పాటు దుస్తులు, టాయిలెట్ సామగ్రి, స్నాక్స్, పాడి నిత్యావసరాలు మరియు మాస్కులను అందించడం ఇందులో ఉన్నాయి. వారి కోసం న్యాయవాదులను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

3. ఒక మత్స్యకారుడు అనారోగ్యం పాలైన నేపథ్యంలో, ఆస్పత్రిలో ఆయనను భారతీయ దౌత్య అధికారి పరామర్శించి, అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

4. భారతీయ మత్స్యకారులు అలాగే బోట్లను వీలైనంత త్వరగా విడుదల చేసే అంశాన్ని కొలంబోలోని మన హై కమిషన్ శ్రీలంక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.

5. ఈ అంశంపై వివిధ రాజకీయ పార్టీల నుంచి విదేశీ వ్యవహారాల మంత్రికి ఫిర్యాదులు అందాయి. తమిళనాడు ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై ఆయనకు ఫోన్ చేశారు. ప్రస్తుత పరిస్థితిని ఆయన వారందరికీ వివరించారు అలాగే వీలైనంత త్వరగా వారిని విడుదల చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నొక్కిచెప్పారు.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 21, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.